


## వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ కోసం ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 18 శనివారం సంపుటి : 27 సంచిక : 255

# అట్టహాసంగా కందుల నారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు

### - శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు






అగ్ని న్యూస్,మార్కాపురం: టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి 54వ జన్మదిన వేడుకలు శుక్రవారం పట్టణంలోని ఆయన స్వ గృహంలో అట్టహాసంగా జరిగాయి. ఉదయాన్నే త్రిపురాంతకం అమ్మవారి దర్శనం చేసు కొని ఆశీస్సులు పొందిన అనంతరం ఆయన మార్కాపురం చేరుకున్నారు. ఆయన ఇంటి వద్ద టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కందులకు జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు. కందుల తండ్రి, పెద్ద నారాయణరెడ్డి, తల్లి నారాయణమ్మలు ఆశీస్సులు అందించారు. కార్యకర్తలు, నాయకులు, బంధువులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కందులను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో నాయకులు వక్కల గడ్డ మల్లికార్జున,డివి కృష్ణారెడ్డి,శాసనాల వీర బ్రహ్మం ,వెన్న పోలిరెడ్డి, పరమేశ్వర రెడ్డి, కందుల రామిరెడ్డి,యక్కలి కాశీ విశ్వనాథం, నాలి కొండయ్య యాదవ్, మాలపాటి వెంకటరెడ్డి, కొప్పుల శ్రీనివాసులు, గుంటక శ్రీనివాసరెడ్డి, కాకర్ల శ్రీనివాసులు, 2లో

# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు

### - పాత నేరస్థులపై నిరంతర నిఘా ఉంచాలి

### - ఎస్పీ మలిక గార్గ్




అగ్ని న్యూస్, ఒంగోలు: పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఎస్ పిమలిక గర్గ్ తెలిపారు. ఒంగోలు సబ్ డివిజన్ లోని ఒంగోలు వన్ టౌన్, టూ టౌన్, తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రత్యేకించి గ్రేవ్, ఎలక్షన్ కేసులు, పలు షీట్స్, పి.డి యాక్టు, ల్యాండ్ సంబంధించిన కేసులు, గుడ్ ట్రయల్ మానిటరింగ్ కేసులు,ఇతర అంశాలపై జిల్లా పోలీసు కార్యాలయంలో డిఎస్పీ, సిఐలు, ఎస్సైలతో జిల్లా ఎస్పీ ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ 2లో

# దివ్యాంగులకు ట్రై సైకిల్ లు పంపిణీ



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: నియోజకవర్గం లోని 7 మంది దివ్యాంగులకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ట్రై సైకిల్ లను శుక్రవారం పంపిణీ చేశారు. క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమం లో త్రిపురాంతకం, పుల్లలచెరువు, యర్రగొండపాలెం,దోర్నాల మండలాలలోని 7 మందికి ట్రై సైకిల్ లను అందజేశారు. విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన పరికరాలు ఇవ్వ టంతో పాటు వారిని అన్ని విధాలా ఆదుకోవటానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని మంత్రి సురేష్ అన్నారు.

## వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ కోసం ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు

అగ్ని న్యూస్,ఒంగోలు: ఈనెల 19న ఆదివారం ఇండియా – ఆస్ట్రేలియా మధ్య జరిగే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ను వీక్షించేందుకు ఒంగోలు మిని స్టేడియంలో భారీ ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేస్తున్నారు.నగరప్రజలు,క్రికెట్ అభిమానులు భారతదేశ విజయాన్ని ఆకాంక్షిస్తూ మధ్యాహ్నం 12.30 గంటలకు మినిస్టేడిమంలో ప్రత్యక్షప్రసారం ద్వారా వీక్షించే అవకాశం కల్పించారు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన తనయుడు బాలినేని ప్రణీత్ రెడ్డి ఈ ఏర్పాట్లు చేసినట్లు వైకాపా నాయకులు తెలిపారు.

## అట్టహాసంగా కందుల నారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు

ఆలంపల్లి శ్రీనివాసులు, పటాన్ ఖాన్, చిలకపాటి చెన్నయ్య, కనిగిరి బాల వెంకటరమణ, జవ్వాజి రామాంజులరెడ్డి,బొగ్గు శేఖర్ రెడ్డి, మట్టం వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.మార్కాపురం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కందులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తర్లుపాడు మండల పార్టీ అధ్యక్షులు చిన్నపరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు గోపి, జాన్, కొనకనమిట్ల,పొదిలి మండలాల టిడిపి నాయకులు కందులను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు

పరిధిలో ఉన్న హత్య, మహిళలపై జరిగే నేరాలు, దొంగతనం, ఎన్ డి పి ఎడ్,పోక్సో, రేప్, ఇతర గ్రేవ్ కేసులు,వివిధ రకాల షీట్ లోని కేసుల ప్రస్తుతం స్టేటస్, కేసుల్లో దర్యాప్తు, అరెస్ట్, రికవరీ, కోర్టులోపెండింగ్ వున్న కేసులు వాటి స్థితి గతులపై సమీక్షించి పోలీస్ అధికారులకు ఎస్పీ పలు ఆదేశాలిచ్చారు.కేసుల ఛేదింపునకు, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు, మెళకువలను అధికారులకు ఎస్పీ దిశా నిర్దేశాలు చేశారుఈ సమావేశంలో పెండింగ్ గ్రేవ్ యు.ఐ కేసులను సత్వరమే పరిష్కారం చూపే విధంగాచర్యలు తీసుకోవాలని, మర్డర్ కేసుల,పోక్సో రేప్కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచి సరైనసాక్ష్యధారాలు సేకరించి నేరస్థులకు శిక్ష పడేలా కృషి చెయ్యాలని,దొంగతనాల కేసుల్లోటెక్నాలజీ ఉపయోగించి కేసులను ఛేదించాలని,ప్రాపర్టీ కేసులలో రికవరీశాతం పెంచాలన్నారు శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తూ,చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై పి.డి చట్టం ప్రకారం చర్యలు తీసుకొనుటకు ప్రతిపాదనలు పంపాలని,ల్యాండ్ సంధించిన కేసులలో పూర్తి సాక్ష్యాధారాలతో నిందితులను అరెస్ట్ చేయాలని తెలిపారు. షీట్స్ లోని నిందితులకు తగిన శిక్ష పడే విధంగా చూడాలని, తీవ్ర నేరాలకు పాల్పడే వ్యక్తులపై, పాత నేరస్థులపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. కోర్ట్ లో చార్జ్ షీట్ దాఖలు చేసిన వెంటనే సిసి/పి ఆర్ సి నంబర్స్ తీసుకోవాలని,ఎఫ్ ఎస్ ఎల్/ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్ లను త్వరితగతిన తెప్పించు కోవాలన్నారు.గతంలో ఎన్నికలకు సంబంధించిన కేసులపై సమీక్షించారు. న్యాయస్థానాలకు హాజరవుతూ కేసుల్లో నిందితులకు గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా శిక్షలు పడేలా కృషి చేయాలని, పోలీసు అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో ఏ ఎస్ పి (అడ్మిన్)కె. నాగేశ్వరరావు, ఒంగోలు డి.ఎస్.పినారాయణ స్వామి రెడ్డి, లడి ఎస్ వి డి ఎస్ పి బి.మరియాదాసు, డి సి ఆర్ బి సిఐ ధర్మేంద్ర బాబు, ఒంగోలు వన్ టౌన్ సీఐ యం లక్ష్మణ్, ఒంగోలు టూటౌన్ సీఐ ఎస్. జగదీశ్, ఒంగోలు తాలూకా సీఐ భక్తవత్సల రెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

### అయోధ్య శ్రీరామ పూజిత అక్షత కలశముల

# శోభాయాత్ర

### - జనవరి 1 నుండి 5 వరకు అక్షతలు పంపిణీ



అగ్ని న్యూస్, ఒంగోలు:శ్రీ రామనామ మహా మంత్ర స్మరణతో అయోధ్య నుండి ఒంగోలు చేరిన పవిత్ర అక్షతల కలశాలను ను స్థానిక గాంధీ రోడ్డు గీతా మందిరం వద్ద నుండి బృందావన్ నగర్ మురళీకృష్ణ మందిరం వరకు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శోభాయాత్రగా తీసుకొని వెళ్లారు. ముందుగా గీతా మందిరంలో విశ్వ హిందు పరిషత్ జిల్లా పురోహిత ప్రముఖ్ వ్యామిజాల ప్రసన్న కుమార్ శర్మ ,విహెచ్ పి జిల్లా అధ్యక్షులు తూనుగుంటమల్లికార్జునరావు, స్వామి భక్తి పరాయణులు చలువాది బదరి నారాయణలచే అక్షతలకలశంకు వైదికయుక్తంగా పూజ నిర్వహింప చేశారు. కలశ పూజలో శ్రీరాముల వారిని ఆవాహన చేసి అధిష్టింప చేశారు.అనంతరం గీతా పరివార్ భక్త బృందం విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, వివిధ హైందవ సంఘ సభ్యులు కలశాలను తలపై పెట్టుకుని, కాషాయ ధ్వజాలను చేపట్టి, శ్రీరామనామ మహా మంత్రాన్ని జపిస్తూ... గాంధీ రోడ్, పివిఆర్ బాలికల పాఠశాల మీదుగా మంగమూరు రోడ్డు నుండి బృందావన్ నగర్ శ్రీ మురళీకృష్ణ మందిరానికి చేరారు.ఈ సందర్భంగా ప్రాంత సత్సంగప్రముఖ్ సోమ సుబ్బారావు మాట్లాడుతూ జనవరి 22వ తేదీ అయోధ్యలోని రామ మందిరంలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరుపుటకు రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ ముహూర్తంనిర్వహించారని, ఆ కార్యక్రమంలో భాగంగా నవంబర్ 5వ తేదీన ప్రాణ ప్రతిష్ట వేడుకలను ఘనంగా నిర్వహించారని ,ఆ వేడుకలలో ఉపయోగించిన పవిత్రాక్షతలను దేశవ్యాప్తంగా ప్రజలందరికీ చేరే విధంగా , శ్రీరామ ప్రతిష్ట మహోత్సవానికి ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తూ స్వామి వారి చిత్రపటాలను పంపిణీ చేసిన సంకల్పించి ప్రతిజిల్లాకు అక్షతలు పంపించారని మన జిల్లాకు వచ్చిన అక్షతలనుశోభాయాత్ర నిర్వహించి ఈనెల 22వ తేదీన మండలాలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా జనవరి 1 నుండి 5 వరకు పవిత్ర అక్షతలను ప్రతిఇంటికి విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ తదితర హైందవ సంఘాల సభ్యులు పంపిణీ చేస్తారని తెలిపారు.చలువాది బదరి నారాయణ, విహెచ్పి జిల్లా అధ్యక్షులు తూనుగుంట మల్లికార్జున్ రావు, విహెచ్పి ప్రాంత సత్సంగ ప్రముఖు సోమ సుబ్బారావు,విహెచ్పినగరాధ్యక్షులు పసుమర్తి వెంకటేశ్వర్లు,కార్యదర్శి గోలిమి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు జిల్లెల్లమూడి వెంకటేశ్వర్లు, పి హరిబాబు, నేరెళ్ల శ్రీనివాసరావు, సీతామహాలక్ష్మి, పిశ్రీనివాసరావు, ఈ బలరాం, ఈ కృష్ణ, సుంకు రఘు, డి సుబ్రహ్మణ్యం,రాజరాజేశ్వరివిహెచ్పి ప్రచార ప్రముఖు రాధా రమణ గుప్తా జంధ్యం, నూనె రామాంజనేయులు, బైరవేశ్వర స్వామి, గంధవల్ల బాలసుబ్రమణ్యం, కే కృష్ణ తదితరులు శోభాయాత్రలో పాల్గొన్నారు.

## స్పందనలో జేసీ కి పలు సమస్యలపై వినతి పత్రం



అగ్ని న్యూస్,కంభం:మండలంలోని స్థానిక ఉదయగిరి బృందావనం ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం జరిగిన స్పందన కార్యక్రమం లో కంభం లోని 54 పోలింగ్ కేంద్రం మార్పు నిమిత్తం, రేషన్ విషయం లో జరుగుతున్న అవకతవకల విషయంపై అలానే స్థానికంగా ఉన్న కుక్కల బెడద పై పరిష్కారం కొరకు కంభం గ్రామపంచాయతీ ఏడవ వార్డు మెంబర్, టీడీపీ నాయకుడు షేక్ హుస్సేన్ (దాదా) జేసీ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ ఒంగోలు పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కేతం శ్రీనివాసులు, 5 వ వార్డు మెంబర్ షేక్ ఇబ్రహీం పాల్గొన్నారు. అలాగే కంభం మండలం ప్రజలు పలు సమస్యలపై జెసి శ్రీనివాసులు కు వినతి పత్రం అందజేశారు.

## మహిళా సాధికారత లక్ష్యం




అగ్ని న్యూస్,మార్కాపురం: మహిళా సాధికారతే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని 16వ వార్డు కౌన్సిలర్ దారివేముల హర్షిత బాబీ తెలిపారుపట్టణంలోని 16 వార్డు పరిధిలో గల అరుణోదయ స్కూల్ సమీపంలో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సేవా సంస్థ (ఏ పి ఎస్ ఎస్ ఎస్) డెవలప్మెంట్ సోషల్ సర్వీస్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా హర్షిత మాట్లాడుతూ ఈ కేంద్రంలో అనేకమంది మహిళలు ఉచితంగా కుట్టు మిషన్ల శిక్షణ ఇవ్వబడుతుందని శిక్షణను సద్వినియోగంచేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలోఏ పి ఎస్ ఎస్ ఎస్ సంస్థ అధ్యక్షులు ఏలూరు పీఠాధిపతులు బిషప్ పొలిమేర జయరావు, నిర్వాహకులు ఏ పి ఎస్ ఎస్ ఎస్ డైరెక్టర్ ఫాదర్ తోమస్ జార్జ్, సెక్రెటరీ ఫాదర్ టిసి ప్రసాద్,కోఆర్డినేటర్ ఝాన్సీ రాణి, సుజాత, మహిళలు పాల్గొన్నారు.

# సంక్షేమంలో దూసుకెళ్తున్న ఏ పి



అగ్ని న్యూస్, పొదిలి: సియం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమంలో ఏ పి దూసుకెళ్తోందని వైసీపీ మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా పొదిలి మండలం మల్లవరం గ్రామం సచివాలయంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదప్రజల పట్ల ఏ విధంగా నడుచుకున్నారో ఏ విధంగా సంక్షేమ పథకాలు పెట్టి ముందుకు తీసుకెళ్లారో అందరికీ తెలుసనితెలిపారు. అనంతరం గ్రామ సచివాలయ పరిధిలో పార్టీ జెండాను ఎగరేశారు.కార్యక్రమంలో మరియు మండల స్థాయి అధికారులు సర్పంచ్ రెడ్డి పోయిన సుబ్బయ్య, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, శివన్నారాయణ, మల్లవరం జువ్వలేరు అక్కచెరువు సర్పంచులు గ్రామ వాలంటీర్లు జువ్వలేరు అక్కచెరువు వైసీపీనాయకులు కొట్టాలపల్లి వైసీపీ నాయకులు కొమ్మసాని రోసిరెడ్డి పాల్గొని విజయవంతం చేశారు.



## కందులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎరిక్షన్ బాబు

అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం వారి నివాసం వద్ద ఏర్పాటుచేసిన వేదిక పైన యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు టిడిపి శ్రేణులతో కందులను దుశ్శాలువా, పూలమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే 2024 ఎన్నికలలో మార్కాపురం ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. మార్కాపురం శాసనసభ్యునిగా అయిన వెంటనే మార్కాపురం ను జిల్లా కేంద్రంగా, వెలుగొండ ప్రాజెక్టు కి అవసరమైన వనరులను సమకూర్చి మన చేతుల మీదుగా ప్రారంభం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల టిడిపి మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి , మాజీ జెడ్ పి టి సి లు జడ్డ రవి , గుమ్మా గంగరాజు , జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు షేక్ మహబూబ్, జిల్లా టిడిపి నాయకులు ఆళ్ల నాశ రెడ్డి , గుండంచర్ల సర్పంచి ఇండ్ల రామకృష్ణారెడ్డి , దేవరాజు గట్టు ఎంపిటిసి దండా వెంకటేశ్వర రెడ్డి , గొబ్బూరు మాజీ ఎంపీటీసీ వెన్న వెంకట్ రెడ్డి, తంగిరాలపల్లె మాజీ ఎంపీటీసీ పిన్నిక వెంకటసుబ్బయ్య యాదవ్, పెద్దారవీడు యూనిట్ ఇన్చార్జి గొట్టం రామనారాయణ రెడ్డి,రాగాల ఈశ్వర్ కుమార్, రామయ్య యాదవ్, జానపాటి కోటేశ్వరరావు, వాయిరి బ్రహ్మ రావులు కందుల నారాయణ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth
18 శనివారం,నవంబర్ 2023

## మార్కండేశ్వర ఆలయంలో నాగులచవితి పూజలు



అగ్ని న్యూస్,మార్కాపురం: కార్తీకమాసంలో వచ్చే చవితి తిథి రోజున జరుపుకునే నాగులచవితి పండుగను శుక్రవారం స్థానిక జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి వారి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో అర్చకులు వేలూరి ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో భక్తులకు విశేష పూజలు జరిపించారు. అనంతరం భక్తులు నాగమయ్య శిలలకు పాలతో అభిషేకం తదుపరి పసుపు కుంకుమలతో  పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వాలిచెర్ల కేశవ రావు శర్మ, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఈదుల చెన్న కేశవ రెడ్డి, ఆలయ సిబ్బంది వాసు, శ్రీను,శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యం ఆర్ పి ఎస్ నియోజకవర్గ
# నూతన కమిటీ ఎన్నిక




అగ్ని న్యూస్,మార్కాపురం: యం ఆర్ పి ఎస్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం స్థానిక  ఆర్ అండ్ బి అతిథి గృహంలో నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నియోజవర్గ  ఇంచార్జ్ దారివేముల రమేష్ మాదిగ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు రావినూతల కోటి మాదిగ  హాజరయ్యారు. ఈ సందర్భంగా  కోటి మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ కోసం 30 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటంలో హక్కుల సాధనలో అనేకమంది మాదిగలు, మాదిగ యువకులు అసువులు బాసారని కానీ నేటికీ కూడా వర్గీకరణ చట్ట బద్దత కల్పించలేదనీ మాదిగలు అభివృద్ధికి దూరమయ్యారని తెలియజేశారు. అనంతరం రావినూతల కోటి మాదిగ మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ గా దారివేముల రమేష్ మాదిగ, మార్కాపురం టౌన్ అధ్యక్షులు దారివేముల విజయ్ మాదిగ, ఉపాధ్యక్షులు జవ్వాజి విజయ్ మాదిగ,అధికార ప్రతినిధి కొప్పోలు ఇసాక్ మాదిగ,ప్రధాన కార్యదర్శి చేబ్రోలు జోషి మాదిగ, కోశాధికారి దారివేముల మణి మాదిగ, కమిటీ సభ్యులను నియమించారు.

# గ్రంథాలయంలో రచయితల సందేశం వక్తృత్వ పోటీలు



అగ్ని న్యూస్,మార్కాపురం: గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం శాఖ గ్రంథాలయంలో వక్తృత్వ పోటీలు,రచయితల సందేశ కార్యక్రమాన్ని గ్రంథ పాలకులు జి వి శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సీనియర్స్ విభాగంలో కవి, కథకుడు, రచయిత అనే విషయంపై నిర్వహించిన ఈ పోటీలో ప్రథమ బహుమతి జె.సోఫియ, రెండవ బహుమతి భార్గవి, మూడవ బహుమతి ఎం అంకిత, జూనియర్స్ విభాగంలో సెల్ ఫోన్  అనే అంశంపై నిర్వహించడం జరిగినది. ఈ పోటీలో ప్రథమ బహుమతి డి యశ్వంత్, రెండవ బహువ ుతి టి. కోటేశ్వరి, మూడవ బహుమతి ఎస్. రేవంత్ గెలుపొందారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా సాధన డిగ్రీ కళాశాల లెక్చరర్ ఎం శేషు కుమార్, కె విజయలక్ష్మి  వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని లు కె శ్యామ్, ఎస్ డి అమీనా పాల్గొన్నారు. ఈ కార్యక్రమమునకు 56 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# కృష్ణాజిల్లా యువ మోర్చా ఇన్చార్జిగా గుంటక

అగ్ని న్యూస్, పెద్దారవీడు: కృష్ణాజిల్లా యువ మోర్చా ఇన్చార్జిగా గుంటక వెంకటేశ్వర రెడ్డి నియమితులయ్యారు. భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ శుక్రవారం విజయవాడలోని నక్షత్ర కన్వెన్షన్ లో రాష్ట్రంలో అన్ని జిల్లాలకు ఇన్చార్జిల నియామకం చేయడం జరిగినది. రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ గా బాధ్యతలు వహిస్తున్న గుంటక వెంకటేశ్వర రెడ్డి కి శుక్రవారం విజయవాడ నక్షత్ర కన్వెన్షన్ లో కృష్ణా జిల్లా యువ మోర్చా ఇన్చార్జి గా  అదనపు బాధ్యతలను అప్పగించారు. బిజెవైఎం జాతీయ కార్యదర్శి వినీత్ త్యాగి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి  శివ నారాయణ బిజెవైఎం జాతీయ కార్యవర్గ సభ్యులు ఉప్పుల వంశీ చేతుల మీదుగా జీవి రెడ్డి నియామకపు పత్రం అందుకున్నారు.  ఈ సందర్భంగా జీవి రెడ్డి మాట్లాడుతూ రాజకీయంగా ఎంతో మందిని అందించిన విజయవాడ జిల్లా ఇన్చార్జి నియమించిన రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షులు మిట్ట వంశీ కృష్ణ,  బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి కి, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవనీత కృష్ణారెడ్డి కి, బిజెపి కృష్ణాజిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తనకు ఇచ్చిన బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వహిస్తానని జీవీ రెడ్డి తెలిపారు.

# ఆరోగ్య విద్య పై అవగాహన కార్యక్రమం



అగ్ని న్యూస్, కొమరోలు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు కెరియర్ గైడెన్స్ లో భాగంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ కోటేశ్వర రావు,సుప్రియ విద్యార్థులకు నర్సింగ్ కోర్సు అంశాలతోపాటు ఆరోగ్య రంగంలో ఎలాంటి ప్రొఫెషనల్ కోర్సుల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థుల సమస్యలకు పరిష్కార మార్గాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన స్థానిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ చైతన్య ని, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ని ,కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ శ్రీనివాసులు,కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకులు కెరీర్ గైడెన్స్ నిర్వాహకులు అబ్బూరి అల్లూరయ్య ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ దే గెలుపు



అగ్ని న్యూస్, పెద్దారవీడు: ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ దే పైచేయి అని ఏఐసిసి కార్యదర్శి, ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి డా సిరివెళ్ల ప్రసాద్ తెలిపారు. పెద్దారవీడు మండలం కుంటలో మండల కన్వీనర్ కొతారు కొండయ్య అధ్వర్యంలో యర్రగొండపాలెం నియోజకవర్గ నాయకులతో సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. చత్తీస్ఘడ్ ఎన్నికల ఇంఛార్జిగా ఉన్న డా సిరివెళ్ల ప్రసాద్ మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో చత్తీస్గడ్, మధ్యప్రదేశ్, తెలంగాణ ,రాజస్థాన్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్లూరి కొండారెడ్డి , రాష్ట్ర యువజన కార్యదర్శి అన్నదాసుల ప్రవీన్ కుమర్ ,రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు ఉద్దండి మల్లికార్జున్ ,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు డి సుబ్బారెడ్డి , జిల్లా ఓ బి సి చైర్మన్ డి కే మస్తాన్ , జిల్లా మైనారిటీ అధ్యక్షులు డి.కాశిం వలి , జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు వలపర్ల మోసేబాబు , ఒంగోలు పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి,మాజీ సర్పంచ్ చిన్న కాశయ్య,పెద్ద దావీదు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# కమిటీతో సంబంధం లేకుండా వర్గీకరణ చేయాలి - ఎమ్మార్పీఎస్ నేత కోటీ

అగ్ని న్యూస్, త్రిపురాంతకం: బిజెపి ప్రభుత్వానికి చిత్త శుద్ది వుంటే యస్సీ వర్గీకరణ కమిటీతో సంబంధం లేకుండా చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రావినూతల కోటీ అన్నారు. త్రిపురాంతకం మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కోటీ మాదిగ మాట్లాడుతూ 1994 సంవత్సరంలో ఈదుముడి గ్రామంలో ఏ బి సి డి వర్గీకరణ జరగాలని ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఏర్పడిందని,.కొన్ని యేళ్లు వర్గీకరణ జరిగిన తరువాత అనేకమంది వర్గీకరణ ఫలాలు పొందగా సోదర సామాజిక వర్గం ఎస్సీ వర్గీకరణపై కోర్టును ఆశ్రయించడం తో వర్గీకరణ నిలుపుదల చేశారని చెప్పారు. ఒకానొక కాలంలో తెలుగు దేశానికి,కాంగ్రెస్,బీజేపీలకు మద్దతు తెలిపారు కానీ వారు మాదిగలను కేవలం ఓటు బ్యాంక్ గానే పరిగణించారు. బిజెపి ప్రభుత్వం 1982 నుండి వర్గీకరణకు కట్టుబడి ఉన్నాం అనడమేహొహొ తప్ప వర్గీకరణ చేయడానికి మొగ్గు చూపించడం లేదన్నారు. ఈ మధ్య కాలంలో జరిగిన మాదిగలహొ విశ్వరూప ప్రధాని మోడీ పాల్గొని కేవలం రాజకీయ పరిణామాలు మాట్లాడారు కానీ వర్గీకరణ విషయానికి వస్తే కమిటీ వేస్తామని అనడం హాస్యాస్పదం అన్నారు. అంతటి సభలో మాదిగల గురించి మాట్లాడలేదు,మాదిగల పురిటి గడ్డ అయిన ఈదుముడి గురించి ప్రస్తావించలేదని కోటీ అన్నారు. కమిటీ వేస్తామని అనడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో రామచంద్ర రావు



కమీషన్,ఉషమేరా కమీషన్ వునాయని అవన్నీ వర్గీకరణ చేయాలని నివేదిక ఇచ్చాయని అయన అన్నారు. బిజెపి చెయ్యాలి అనుకున్న పెద్ద నోట్లు,మహిళ బిల్లు,ట్రిబుల్ తలాక్ ,వంటి బిల్లులు ఆగలేదు కానీ యస్సీ వర్గీకరణ అగటం ఏమిటని అయన మండిపడ్డారు. ఈ బిల్లులు ఏ కమీషన్ వేసి రద్దు చేశారని ఇప్పటికైనా చిత్త శుద్ది వుంటే శీతాకాల సమావేశాలలో కమిటీతో సంబంధం లేకుండా వర్గీకరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ మధ్య కాలంలో ఒక విన్నపాన్ని పంపించడం జరిగిందని ఇక్కడ యస్సీ లలో ఏ కులం వెనుకబడి వుంటే ఆ కులాన్ని అభివృద్ధి చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పీటర్ మాదిగ,స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు త్రిపురా మాదిగ, ఉద్యోగ సంఘ నాయకులు కోటేశ్వరరావు,ప్రసాద్ మాదిగ, విలాస రావు మాదిగ, మండల కమిటీ నాగరాజు,సుధ ,లాజర్,సుందరయ్య,చిన్న,మోసే,అనిల్,తదితరులు పాల్గొన్నారు.



RK అగ్నిన్యూస్ The Power Of Truth



## చెడ్డి గ్యాంగ్ పట్ల అప్రమత్తంగా ఉండండి

### - ఎస్ఐ పులి రాజేష్




అగ్ని న్యూస్, కంభం: రాష్ట్రం లో చెడ్డి గ్యాంగ్ (కరుడు గట్టిన దొంగలు) కదలికలు ఉన్నాయని, కంభం మండలం ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి అని కంభం ఎస్ఐ పులి రాజేష్ తెలిపారు.తెలియని వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో పర్యటించినచో స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియజేయాలి అన్నారు.రైల్వే స్టేషన్లలో, బస్టాండ్ లల్లో ప్రజలు గమనిస్తూ ఉండాలి అని,అనుమానిత వ్యక్తులు ఇంటి డోర్ కొట్టినచో పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని సూచించారు.

## గిద్దలూరు నియోజకవర్గ బి జె పి కో కన్వీనర్ గా గుమ్మా రాముడు



అగ్ని న్యూస్,గిద్దలూరు:భారతీయ జనతా పార్టీ గిద్దలూరు నియోజకవర్గంకో కన్వీనర్ గా గుమ్మ రాముడు యాదవ్ ను నియమించారు.తనని కో కన్వీనర్ గా నియమించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి కి , జోనల్ ఇంచార్జ్ సన్నారెడ్డి దయాకర్ రెడ్డి కి, ప్రకాశం జిల్లా ఇంచార్జ్ పి.రవిశంకర్ కి, జిల్లా అధ్యక్షులు పి.వి శివారెడ్డి కి, గిద్దలూరు అసెంబ్లీ కన్వీనర్ మంచాల బ్రహ్మేశ్వర ప్రసాద్ కి ధన్యవాదాలు తెలిపారు,బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు కి, బాధ్యతలు రావటానికి సహకరించిన ప్రతి ఒక్కరి కీ, పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. క్రమశిక్షణతో పార్టీ ఆదేశాలకు అనుగుణంగా నా బాధ్యతలను నెరవేర్చ గలనని, పార్టీ కార్యకర్తల నాయకుల సమన్వయంతో పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తాననీ అంకిత భావం తో పని చేస్తానని గుమ్మ తెలిపారు.



## కందుల బర్త్‌డే ఫోటో గ్యాలరీ

















Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)